విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బాలకృష్ణ జోలికొస్తే ఊరుకోం: మాజీ మంత్రి నారాయణ, కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంతపాలనతో ఆంధ్రరాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు .నెల్లూరు టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద టీడీపీ నేతలు నిర్వహిస్తున్ రిలేనిరాహారదీక్షలు గురువారంతో8వరోజుకుచేరుకున్నాయి భారీర్యాలీగా తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీనాయకులుమద్దతు తెలియజేస్తూ దీక్షలో ఆశీనులయ్యారు. దీక్షలో మాజీ మంత్రిపొంగూరు నారాయణపోస్టు కార్డు ద్వారా సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపుతూ నిరసన చేపట్టారు. టీడీపీ శ్రేణులతో కలిసి రిలేదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్అంబేద్కర్రాజ్యాం గంరాస్తే ఆంధ్రరాష్ట్ర ప్రజలను అణగతొక్కేం దుకు నియంత్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీకి వస్తున్న ఆధరణ చూసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భయపడుతూ చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయించారని ఎద్దేవాచేశారు. వైసీపీ పతనంఖరారై పోయిందన్నారు. త్వరలోవెలువడనున్న తీర్పులో కడిగిన ముత్యంలా చంద్రబాబునాయుడు విడుదల కాబోతున్నారనిచెప్పారు. ప్రజల ఆశీర్వదంతో 2024లో టీడీపీ ప్రభుత్వంరానుందని తెలియజేశారు. అనంతరం టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌పై, మంత్రి అంబటిరాంబాబుపై ఓరేంజ్‌లో ధ్వజమెత్తారు.అసమర్థపాలనకు జగన్ కేరాఫ్అడ్రస్‌గా మారారని దుయ్యబట్టారు శాసనసభ సమావేశాల్లో మంత్రిఅంబట "రాంబాబు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవాచేశారు. బాలకృష్ణ జోలికొస్తే ఊరుకునేదేలేదని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు కరిముల్లా మాజీజడ్పిటిసి విజేత మున్సిపల్మాజీచైర్‌పర్సన్ అనురాధ టీడీపీముఖ్యనేతలు కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లోపాల్గొన్నారు.

మండల కన్వీనర్ హెూదాలో తొలిసారి రాపూరుకు విచ్చేసిన దయాకర్ రెడ్డి

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండల వైఎస్సార్ సీపీఅధ్యక్షు లుగా పదవి చేపట్టిన అందరి ఆత్మీయుడు,స్నేహం సిలీ పాప కన్ను దయాకర్ రెడ్డి తొలిసా రిగా రాపూరు పట్టణానికి విచ్చే సిన సందర్భంగా కనీవినీ ఎరుగని రీతిలో అభిమానులుశ్రేయో భిలాషులు,ఆత్మీయులు పార్టీ నాయకు లు,కార్యకర్తలుగజమా లతో ఘన స్వాగతం పలికారు రాపూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం వద్దకు చేరుకున్న పాపకన్ను దయాకర్ రెడ్డికి అడుగడుగు నాబ్రహ్మరథం పట్టారు. తీన్మార్ బృందాలతో పాటు, మేళతాళాలతో, పెద్ద ఎత్తున బాణసంచా పేలుళ్ళ, కోలాహలం మధ్య సభావేదిక వద్దకు చేరుకున్న పాపకన్ను దయాకర్ రెడ్డికి పలువురు శాలువాలు కప్పి, బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు రాష్ట్రరైతుసంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి ,తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు కయ్యూరు చెంచు రామిరెడ్డి,మం డల ప్రజాపరిషత్ వైస్ చెర్మన్ పొలం రెడ్డి పెంచలరెడ్డి,నల్లవడ్ల వేంకట రమ ణారెడ్డి,శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డిశశిధర్‌రెడ్డి, గంగిశెట్టివేం కటేశ్వర్లు,మాదమాల పిచ్చిరెడ్డి,సయ్యద్ సయీద్, సూర్యనారాయణ రెడ్డి, మున గాలవిజయ నాయుడు, పొనుగొటి అశోక్ నాయుడు, పిట్ట బొయినవేంకటసుబ్బయ్య ,కొండయ్య ,బుజ్జిరెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి,డాక్టర్ ఖాదర్ బాషా, కయ్యూరు మొరళీ మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,శ్రీ ధర్రెడ్డి,గని, వరబాబు,పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, పాపకన్ను అభిమా నులు, అను చరులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి : ఎంపీపీ పద్మజా రెడ్డి

విశాలాంధ్ర - అనుముసముద్రంపేట: అక్షర చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఈనెల 24న ఆదివారం నిర్వహించనున్న వయోజనుల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ శ్రీమతి బి పద్మజా రెడ్డి కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు , ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండలంలో 19 పంచాయితీల పరిధిలో 1235 మంది వయోజనులు చదువు నేర్చుకున్నారని వారంతా పరీక్షలు రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరిని కలిసి పరీక్షల పట్ల అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ పరీక్షలు రాసేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు .కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ జి అంకారావు పలువురు అధికారులు, పాల్గొన్నారు.

డీకేడబ్ల్యూకాలేజ్ లోగురజాడ జయంతిఉత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నగరంలోని దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో గురజాడ161 జయంతి ఉత్సవాలుజరిగాయి.ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గిరి తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేసినకవులలో గురజాడ అప్పారావు ముఖ్యులనీ వారి సాహితీ సేమరువలేనిదని అన్నారు ఈ సందర్భంగా సర్వోదయ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డా.కాళిదాసు పురుషోత్తం మాట్లాడుతూ స్త్రీల సామాజిక సమస్యల మీద తన రచనల ద్వారా పోరాడిన మహాకవి గురజాడ అంటూ ఆయన రచించిన కన్యాశుల్కనాటకం మరువలేని మహెూ న్నత సాహితీ రత్నం అన్నారు. నెల్లూరు వారైన బంగోరె వంటి పలువురువిమర్శకులుగురజాడకు సంబంధించిన అనేక విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం నుంచి విచ్చేసిన సాహిత్య సురభి స్థాపక అధ్యక్షులు, ప్రముఖన్యాయవాది వృద్ధుల కళ్యాణ రామారావు గురజాడ మాటల మనిషి కాదనిచేతలమనిషి -రాతల మనిషని, ఎంతో ప్రతిభావంతుడైనమహాకవిఅని అన్నారు. ఈసందర్భంగాకళాశాల ప్రిన్సిపల్ డా.గిరి అర సం గౌరవాధ్యక్షులు డా. పెరుగు రామకృష్ణ వృద్ధుల కళ్యాణ రామారావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.కె. కళాశాల తెలుగుఅధ్యాపకులుడా.కెకరుణశ్రీ,డా.ఐసుభాషిణి, డా.కెవి. సత్య నారాయణ, డాకె.ఈశ్వరమ్మతోపాటు పరిశోధక విద్యార్థులు వెంకటరమణ, ప్రదీప్ పాల్గొన్నారు.

బీజేపీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

జాతీయ రహదారిని దిగ్బంధించిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నేతలు...



విశాలాంధ్ర - మర్రిపాడు: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాదిగ ఉప కులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈనెల 18 నుండి 22 వరకు జరుగుతున్న ఐదు రోజుల అత్యవసర పార్లమెంట్ సమావేశంలోని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి బిజెపి ప్రభుత్వం మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మర్రిపాడు నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై మహజన సోషలిస్ట్ పార్టీ , ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ వందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ మాదిగలను గత తొమ్మిది ఏండ్లుగా బీజేపీ మోసం చేస్తుందని ఈ సమావే శంలోనే 22 లోపల ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బిజెపి తెలుగు నేలమీద బీజేపీ అగ్రనేలు ఎలా అడుగుపెడతారో చూస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, మహజన సోషలిస్ట పార్టీ మర్రిపాడు మండ ఇన్చార్జ్ సోంపలల్లి హజరత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ కుంటా మల్లికార్జున మాదిగ, దుద్దు రవి మాదిగ, మంద నాగరాజు,ఎంఎంఎస్ మండల అధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ,ఎన్.అంకయ్య, ఎన్ అదివ య్య,ఎన్ రవి.ఎన్ రాము,ఎన్ విజయ్,ఎఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

33% రిజర్వేషన్లో 50%ఒబిసి మహిళలకు కేటాయించాలి

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: మహిళారిజర్వేషన్ బిల్లులో 50శాతం ఓబిసిమహిళలకు కేటాయించాలని న్యూఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొన్న బీదమస్తాన్ రావుగురు వారంఢిల్లీలో నిజంతర్ మంతర్ దగ్గరజాతీయబిసిసంక్షేమ సంఘంఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహిళా బిల్లులో 50% ఓబిసి మహిళలకు రిజర్వేషన్కేటాయించాలని ధర్నా కార్యక్రమంజరిగింది ఈధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీద మస్తానావుమాట్లాడుతూ జనాభాలో సగభాగంగా వున్న మహిళల కుచట్ట సభల్లో 33% రిజర్వేషన్, కల్పించడంశుభపరిణామ మని, అయితే పార్లమెంటులోప్రవేశపెట్టే మహిళా బిలు ్లపేరుతోఅర, కొరగావున్నఓబిసిలు పోటీచేసే స్థానాలు మహిళాబిల్లుపేరుతోమళ్ళీ ఆస్థా నాలుకూడా అగ్రవర్ణమహిళలకుకట్టబెట్టేకుట్రలు జరుగకుండాచట్టసభలలోమహిళలకు 33%రిజర్వే షన్లో50% ఒబిసిమహిళలకు సబ్కోటాకేటాయిస్తూ బిల్లును సవరించి పార్లమెంట్లో పాస్చే యవలని నదిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులుఆర్.కృష్ణయ్య, పలురాష్ట్రాల నుండి వచ్చినబిసి నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా నిమజ్జన ఏర్పాట్లు: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగాఏర్పాటుచేసినవినాయక విగ్రహాలనిమజ్జనానికి విచ్చేసేభక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలియజేసారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరిఆలయంసమీపంలోని నిమజ్జనంఘాట్ వద్ద వసతులను కమిషనర్ గురువారంపర్య వేక్షిం చారు. ఈ సందర్భంగా కమిషనర్, మాట్లాడుతూ నిమజ్జనం కార్యక్ర మం కోసం ఘాట్ వద్దభారీక్రేన్లు, మరబోట్లు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రి పూటలైటింగ్ సి.సి కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం మైక్ అనౌన్స్మెంట్ తదితర వసతులు కల్పిం చామని తెలిపారు. పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో కార్మికులు, శానిటరీ ఇన్స్పెక్టర్లను కేటాయించి ట్రాక్టర్లు, చెత్త సేకరణ ఆటోలతో ఘాట్ ప్రాంగణం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలాపర్యవేక్షిస్తున్నా మని కమిషనర్ వివరించారు. నిమజ్జనం జరిగే చెరువుప్రాంతంలో ఆకులు, పూలు ఇతం వ్యర్థాలు వేయకుండా భక్తులకునిరంతరం సూచనలుచేస్తూ ఉండాలనిస్థానికసిబ్బందినిఆదేశించారు.ఘాట్ ప్రాంగణంవద్దఅన్నిరక్షణా చర్యలతోపాటు, భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించామని కమిషనర్ తెలిపారు.వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసే నిమజ్జన విగ్రహాలను ప్రణాళికాబద్ధంగా ఘాట్, ప్రాంతానికి తీసుకొచ్చేలా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కమిషనర్తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

రాజకీయ పార్టీలను కోరిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఓటర్ల జాబితాస్పెషల్ సమ్మర్ రివిజన్ లోభాగంగా జిల్లాలో నూతన పోలింగ్ కేంద్రాలఏర్పాటు ,పోలింగ్ కేంద్రాల మార్పుతదితర అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటేరాతపూర్వకంగాతెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మర్ రివిజన్ 2024 లో బాగంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్తదితర అంశాలపై గుర్తింపుపొందినరాజకీయపార్టీల ప్రతినిధులతోజిల్లాకలెక్టర్ హరి నారాయణన్ వారాంతపు సమావేశం నిర్వహించారుఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకుఅనుగుణంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై ఏవైనాసూచనలువుంటే సంబంధిత ఈ.ఆర్. ఓలదృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లాలోని 8 నియోజక వర్గాలపరిధిలో ప్రస్తుతం 2,303పోలింగ్కేంద్రాలు ఉన్నాయని, కొత్తగాఎనిమిది పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదిం చామని, వాటిలో కందుకూరునియోజకవర్గంలో 2,కోవూరు నియోజకవర్గంలో 1,నెల్లూరురూరల్ నియోజకవర్గంలో3, సర్వేపల్లి నియోజకవర్గంలో2 ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిపాదించిన 8పోలింగ్ కేంద్రాలతో కలుపుకొని మొత్తం పోలింగ్ కేంద్రాలు సంఖ్య 2,311 కు చేరనుందని కలెక్టర్ తెలిపారు.1350 మంది ఓటర్లు కల్గిన పోలింగ్కేంద్రాల పైప్రత్యేకదృష్టిసారించి,అవసరమైతే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలుపంపాలని జిల్లాకలెక్టర్, ఈఆర్ఓలను ఆదేశించారు.

నేడు చేజర్లలో జగనన్నకు చెబుదాం

- అర్జీలు స్వీకరించనున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం10గంటలకుజగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. జిల్లా, మండలస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలోమండల పరిధిలోని గ్రామాల ప్రజలుతమ సమస్యల పైఅర్జీలనుఅందజేయాలని కోరారు.గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగానిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్నిప్రజలు సద్వి ని యోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఉత్సవాల్లో భారీ అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వినాయక చవితి పండుగ ప్రారంభమైన తర్వాత నాలుగవ రోజైన గురువారం పలు గ్రామాల్లో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఏఎస్పేట బస్టాండ్‌సెంటర్లో స్థానికభలిజకాపువర్గీయులఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమంమధ్యా హ్నం, సాయంత్రం రెండు పూటలా నిర్వ హించారు. వినాయకఉత్సవకమిటీనిర్వాహకులుపులిభాస్కర్‌బాబు,పులిశ్రీహరి,పులిఉదయ్.సీతదంపతులు,మురళి,సుధాకర్,గరిసపాటిభాస్కర్ ,పులిమోహన్, బాబు,పులిరవి,గరి సపాటి దిలీప్ ,సుమన్, పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలుస్తాం..

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: పేదలకు అండగా నిలుస్తామని, ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.చిన్నారావు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు అండగా తమ ఆర్గనైజేషన్ నిలిస్తే అక్రమ కేసులు బనాయిస్తారా అని ప్రశ్నించారు. సమాజంలో మానవ హక్కులు రాజ్యాంగం ప్రకారం సమానంగా ఉన్నా యని తెలిపారు. ఆ హక్కుల ద్వారా స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉందని, అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు కూడా ఉందన్నారు. తాము ప్రజా సమస్యల పై మాట్లాడితే అక్రమంగా కేసులు పెట్టడం ఎంతవరకు సబని ప్రశ్నించారు. తమ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఉన్న తాధికా రులకు సమస్యపై వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు జే ఎస్ గుప్తా, దానం మాలాద్రి, లినీత్ తదితరులు పాల్గొన్నారు.

బద్దెవోలులో పోషణ కార్యక్రమం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం బద్వేల్ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మనుబోలు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు కిశోర బాలికలకు రక్తహీ నత వ్యక్తిగత పరిశుభ్రత గురించి చిన్నారుల పరిశుభ్రత గురించి అవ గాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఎం.ఎస్.కె.హర్షవీణ, అంగన్వాడీలు దొరసానమ్మ, సంపూర్ణ, హెల్పర్ అంబికా, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు విధిగా పట్టించాలి: సునీత

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు తల్లి ముర్రు పాలు విధిగా పట్టించాలని తద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం సెక్టార్ -2లోని మాలకొండ గ్రామంలో సీడీపీఓ శర్మిష్ఠ సూచన మేరకు గురువారం సూపర్వైజర్ సునీత ఆధ్వ ర్యంలో మాలకొండ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తక్కువ ఖర్చుతో అధిక పౌష్టిక విలువలు కలిగిన పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వజ్రమ్మ అంగన్వాడీ టీచర్ చుండి పార్వతి,హెల్పర్ బి.సుశీల,ఆశా వర్కర్ కె.భాగ్యలక్ష్మి మరియు తల్లులు,గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

7 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం మాతినవారిపాలెం గ్రామ పొలాల్లో లోపల బయట పేకాట ఆడుతున్న 7 మంది పేకాట రాయుళ్ళను కావలి రూరల్ ఎస్సై సుమన్, తన సిబ్బందితో కలిసి గురువారం పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.4200 నగదు స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట, గంజాయి వివరాలు తెలిస్తే తెలియజేయాలని ప్రజలను కోరారు.

బిడ్డకుతల్లిపాలువిధిగాపట్టించాలి: సునందా

విశాలాంధ్ర - రాపూరు: బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తి పెంచు తుందని తప్పని సరిగా తల్లి పా లువిధిగాపట్టించాలని,బిడ్డవీ పుట్టిన వెంటనే అరగంట లోపు తల్లి ముర్రు పాలు పట్టించాలని రాపూరు ఐసిడిఎస్ సిడిపిఓ సునందా ప్రత్యక్ష పర్వేక్షణలో గోనుపల్లి సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యాలక్ష్మీ వెపినాపిసెక్టర్ సూపర్ వైజర్ సౌజన్య తెలియజెసారు. ఈకార్యక్రమములో,అంగన్వాడి కా ర్యాకర్తలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వరికుంటపాడు : టిడిపి వరికుంటపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలు ధర్మవరంలోని ఆయన నివాసం వద్ద పలువురు రాజకీయ ప్రముఖులు, మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ముజ్జె కు జన్మదిన శుభాకాంక్షలు శుభాశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా తనకు ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈవేడుకల్లో ధర్మవరం గ్రామస్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నాభూమి నాదేశం స్వచ్ఛభారత్ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెహ్రూ యువకేంద్ర, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నాభూమినాదేశం స్వచ్ఛభారత్కార్యక్రమాన్ని నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలోనిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల చేత స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి ప్రతి విద్యార్థి చేత మట్టిని సేకరించడంజరిగిందితరువాత కళాశాల ప్రాంగణాన్నిశుభ్రంచేయించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్ర మంలోజిల్లా యువజన అధికారి మహేంద్రరెడ్డి ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ఆఫీసర్ కరుణ కుమారిభారతి ప్రసన్న పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోమహేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూశుభ్రతమీద అవగాహనకలి గిఉండా లనిదేశఅభివృద్ధికి ప్రతిఒక్కరూపాటు పడాలని నాభూమినా దేశం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలియజేశారు.

జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని కొండ సముద్రం గ్రామసచివాలయం ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో బాగంగా వలంటీర్లకు సర్వే చేయు విధానం మరియు అవగాహనపై సర్పంచ్ మన్నం వెంగమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష విధివిధానాల గురించి వివరించారు.

నియోజకవర్గాల వారీగా మాదిగల చైతన్య సదస్సులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : సమాజంలో వెనకబడిన మాదిగలను చైతన్య వంతం చేసేందుకు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోని యోజ కవర్గాల వారీగా సమావేశాలను త్వంలో ఏర్పాటు చేస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్పందింటి సుబ్బయ్య మాదిగవెల్ల డించారు ఈ మేరకు ఆయన నెల్లూరు అంబేద్కర్భవన్లో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత మూడు దశాబ్దాలుగా ఎస్సీవర్గీ కరణతో మాదిగలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం తాముపోరాటం చేస్తున్నామన్నారు. నియోజక వర్గాల వారీగాచైతన్య సదస్సులు పూర్తయినతర్వాత నెల్లూరు నగరంలో భారీబహిరంగసభ ఏర్పాటుచేసిమాదిగల సత్తాను చాటుతామన్నారు. మాదిగలకు రాజకీ యంగా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్‌చేశారు. తమ భవిష్యత్తు కోసంరాబోయేసార్వత్రికఎన్నికల్లో మాదిగలు ప్రధాన పాత్ర పోషించబోతున్నారన్నారు. సీమాంధ్ర ఎమ్మా ర్పీఎస్ గౌరవ అధ్యక్షు దుకాకిశ్రీనివాసులు మాట్లాడుతూదళితుల అభ్యు న్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు దళితుల కోసం అనేక సంక్షేమ పథకా లనుఅమలుచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బద్దెపూడి వెంకటరావు, కన్యకేశ్వరరావు, చిన్నా,కామేష్, దగ్గోలు రాజు, గోవిందాసూరి, మన్నెం తాతారావు, ఇమ్మానియేల్తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌లడ్డును వేలంలో దక్కించుకున్న భక్తులు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం లో మూడవ రోజైన బుధ వారం రాత్రి కొన్ని ఉత్సవ గణేషుని నిమజ్జన కార్యక్రమం జరిగింది. మరి కొన్ని ఐదవరోజు నిమజ్జనం చేయటం జరుగు తుంది గ్రామోత్సవం ముందు గణేషు లడ్డు ప్రసాదం భక్తుల సమక్షంలో వేలం వేయడం జరిగింది. వివిధ విగ్రహాల వద్ద లడ్డు వేలంలో రాపూరులోని పడమ టివీధిలోని సిద్దలయ్య సెంటర్లో ఏర్పా టు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం వేలంలో 35వేల రూపాయలకు జేమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాం డెంట్ బులగాకుల మునీం ద్రరెడ్డి దక్కించుకున్నారు, రాపూరు పంచాయతీ పరిధిలోని మద్దుల మడుగు సెంటర్లోని రాధసమేతశ్రీ గోపాల కృష్ణ దేవ స్థానంలో ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం వేలంలో 26వేల రూపాయలకు సూర్యనారాయణరెడ్డి దక్కించు కొన్నారు, రాపూరులోని కొత్త పేటసిని మహల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం 20 వేల 500 వందలకుబాలాజీ దక్కించు కొన్నా రు, సైదాదు పల్లి గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం వేలంలో 12వేల రూపాయలకు బత్తిన సంజీవ్‌రెడ్డి దక్కించుకున్నారు, అత్య ధికం గా దేవులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం 75 వేల రూపాయలకు ఎల్లా రెడ్డి దక్కించుకున్నారు. గణేషుని కృపాక టాక్ష లుఅందరికి కలగాలనిగణేషునికోరుకోనిప్రసాదాలనుఅందుకోన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : అధికారానికివచ్చినవారంలోసిపియస్ విధానాన్నిరద్దుచేసిపాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తానని చెప్పిన సియంజగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి4సంవత్సరాలుదాటిన సిపియస్ నురద్దుచేయకుండా జిపియస్అనే విధానాన్నితీసుకురావడం ఉద్యోగ, ఉపాధ్యాయులుఅందరూ వ్యతిరేకిస్తున్నారు అనిఉద్యోగులు అందరూపాత పెన్షన్విధానానికిమాత్రమేకట్టుబడి ఉన్నారని బిటిఏ నెల్లూరు జిల్లాప్రధాన కార్యదర్శిచిట్టేటిరమేష్,తెలియజేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షం లోఉన్నప్పుడు,పాదయాత్ర లోఅడుగడుగునా ఉద్యోగులకు సిపియస్ నురద్దుచేస్తామని హామి ఇచ్చి, ఉద్యోగుల ఓట్లు ద్వారా గెలిచి, గెలిచాకా మాట మార్చడం చాలా దారుణం అని తెలియ జేశారు. ఉద్యోగులుగతపది సంవత్సరాల నుండి సిపియస్రద్దుకోసం పోరాటాలు చేస్తుఉంటేవారియొక్కమనోభావాలను పట్టించుకోకుండా నిన్న మంత్రి వర్గ కేబినెట్ సమావేశంలో జి.పి.యస్ ను ఆమో దించి అసెంబ్లీ సమావేశాలలో పెట్టిజి.పి.యస్ నుచట్టం చేయాలని చూడడం దుర్మార్గమని తెలియజేశారు.ఖచ్చితంగాఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులుఏకమై ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎటువంటి గ్యారంటీ లేని జి.పి.యస్ నూతన పెన్షన్ విధానాన్ని తీసుకురావడాన్ని వ్యతిరే ఖిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలాఉద్యమాలు చేస్తామని తెలియజేశారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

విశాలాంధ్ర -మనుబోలు: వినాయక చవితి ఉత్సవాల్లో అపశృతి విద్యుత్ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మనుబోలు మండలం వీరంపల్లి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన ఎన్.పవన్‌కుమార్ విద్యుత్ రావడంలేదని చెక్ చేస్తూండగా ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగిలి చనిపోయినట్లు పేర్కొన్నారు. చేతి కింది వచ్చిన కొడుకు అకాల మరణంతో ఆకుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరు అయ్యారు. గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అంపగించారు.

దళితుల భూములు ఆక్రమించిన వ్యక్తికి కొమ్ముకాస్తున్న ఎమ్మార్వో

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఉలవపాడు మండలం కరేడు గ్రామ ఎస్సీలకు సంబంధించిన భూములను ఆక్రమించిన వ్యక్తికి ఉలవపాడు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు విమర్శించారు. ఈ సందర్భంగా కందుకూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బి సురేష్ బాబు మాట్లాడుతూ 1998 సంవత్సరంలో కరేడు గ్రామానికి చెందిన 34 మంది ఎస్సీలకు సర్వేనెంబర్ 1287 /3 నందు 8.50 సెంట్లు మెట్ట సీలింగ్ భూమిని ఒక్కొక్క దళితులకు 25 సెంట్లు చొప్పున డిఫారం పట్టాలిచ్చారని అప్పటినుండి దళితులు సాగు చేసుకుంటున్నారు. అయితే కొండవ నాయుడు అనే వ్యక్తికి ఈ భూమి మీద అతను దొంగ పాసుబుక్కు పుట్టించి ఈ పొలం నాదేనని వారిని పొలంలోనికి రానివ్వకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ పొలంలో నివాసం ఉంటూ పొలంలో వేసిన సొకలు, మామిడి చెట్లు వాటి ద్వారా వచ్చే పంటను అమ్ముకుంటూ ఉంటే సంబంధించిన ఉలవపాడు ఎమ్మార్వో ఆక్రమించిన వ్యక్తికి కొమ్ముకాస్తూ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు .పొలం తమదేనని రెండుదుపాలు కోర్టుకు వెళ్ళగా రెండుసార్లు దళితులకే అనుకూలంగా రావడంజరిగింది. అయితే కొండప నాయుడు అనే వ్యక్తి రెవెన్యూ యంత్రాంగం మీద కోర్టుకు పోగా మరలా కరేడు దళితులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ పొలం కోర్టులో ఉంటే అక్కడ నివాసం ఉంటున్న కొండపనాయుడుని రెవెన్యూ అధికారులు ఏమనకుండా దళితులను మటుకు అటువైపు పోవద్దంటూ అది కోర్టులో ఉంది కనుక కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని దళి తులకు చెప్పి కొనపు నాయుడు చౌక చెట్లను నరికి మామిడి "పండు నమ్ముకుంటున్న అతనిని ఏమీ అనటం లేదని ఉలవపాడు ఎమ్మార్వో మరియు రెవెన్యూ అధికారులు అతనికి కొమ్ముగా ఉన్నా రని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా భూమిలో ఉంటున్న కొండవ నాయు డు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. దళితులకు సిపిఐ వారి భూమి వారికి వచ్చేవరకు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, కోటేశ్వరరావు,కరెంటుదళితులు ప్రకాశం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టిసీమ ద్వారా నీరు అందించిన రైతుభాందవుడు చంద్రబాబు: చేజర్ల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నెల్లూరు రూరల్ ఎంఎల్ ఏ కార్యాలయంలో రూరల్, శాసనస భ్యులు కోటంరెడ్డిశ్రీధర్ రెడ్డిఆధ్వర్యంలో జరుగుతున్నరిలే నిరాహారదీక్షల శిబిరంలో 9వరోజు దీక్షలో రైతులు పాల్గొనగా దీక్ష శిబిరంను కోటంరెడ్డి గిరిధర్రెడ్డి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటం తోను,నారాలోకేష్ యువగళం పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలనుండిమద్దతు వస్తుండటంతో, విరి పర్యటనలు ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికలలో పుట్టగతులు ఉండవనే ఉద్దేశంతో, ఆపర్యటనలు ఎలాగైనా అపాలనే ఉద్దేశంతో, వైసిపి ప్రభుత్వం కుట్రపన్ని చంద్రబాబుపై అక్రమకేసులు బనాయించి అరెస్టు చేయించింది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు మన రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతెలుగువారందరూ కూడా నిరసన తెలియచే స్తున్నారు .ఏరోజు బయటకిరానిసాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా పెద్ద ఎత్తున రోడ్డు మీదకు వచ్చి, తెలంగాణ తమిళనాడు, కర్ణాటక, మహా రాష్ట్ర తోపాటు వివిధ రాష్ట్రాల్లో నిరసనలు తెలియచేస్తున్నారు అంటే చంద్రబాబు నాయుడు గొప్పతనం ఎమిటో అర్థమవుతుంది. గురువారం దీక్షలో నెల్లూరురూరల్నియోజకవర్గరైతులు పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రైతాంగం అంతాకూడా, నెల్లూరు జిల్లారైతాంగానికి చంద్రబాబునాయుడు చేసిన మేలును ఒకసారి గుర్తుచూసుకోవాలి. పట్టిసీమ ప్రాజక్టుద్వారా నదులుఅనుసంధానం చేసి, వృధాగా పోతున్న గోదావరి జలాలను కృష్ణనదికి తెచ్చికృష్ణా జలాలను సోమశిల ప్రాజెక్టుకు తరలించి అయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకున్నారు. కావున జిల్లా రైతాంగంఅంతాకూడాఅయనఅక్రమఅరెస్టును ముక్తకంతంతో ఖండించాలి.

నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు:వినాయక చవితిఉత్సవాలముగిం పుసం దర్భంగా శోభాయాత్ర నిమజ్జోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు వినాయక చవితి ఉత్సవ సమితి నాయకులు పేర్కొన్నారు . గురువారం నగరంలో టీవీఎస్ కళ్యాణ సదన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి ఘనంగాఉత్సవాలునిర్వహిస్తున్నామని ముగింపుశో భాయాత్రనిమజ్జోత్సవాలనుఅంతేఘనంగానిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పారు. జిల్లా యంత్రాంగం యుద్ధప్రాధి పధికిన ఏర్పాటు చేశారు అన్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షు లువేలూరు మహేష్,.ప్రధాన కార్యదర్శి పి సురేంద్ర రెడ్డి కోశాధికారి ఏ వి ఆర్మోహన్రావుమల్లికార్జున్రెడ్డి హర్షవర్ధన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు పోస్ట్ కార్డ్ ద్వారా నిరసన

విశాలాంధ్ర - కొండాపురం: మండలం లోని నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, రాజమండ్రీ సెంట్రల్ జైలులో వున్న నా నాయకుడికి పోస్ట్ కార్డ్ ద్వార సంఘీభావం తెలియచేయడం జరిగింది. అక్రమ అరెస్ట్కి నిరసనగా ఈ రోజు ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జి శ్రీ బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో ఉత్తర ఉద్యమం కార్యక్రమం చేపట్టి , కలిగిరి మండల పోస్ట్ ఆఫీస్ నుండి రాజ మండ్రీ సెంట్రల్ జైలుకి ఉత్తరాలు పంపిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మరియు సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘ వేంద్ర, . ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ -ప్రజల కోసం జీవి తం అంకితం చేసిన బాబుపై కుట్రపూరితంగా కేసులు పెట్టించిన జగన్రా ష్ట్ర అభివృద్ధి కోసం బాబు అహోరాత్రులు శ్రమించారు నిప్పు లాంటి నిజం బాబు, అతనిపై పెట్టిన అక్రమ కేసులను వ్యతిరే కిస్తున్నాం మచ్చ లేని బాబుకి న్యాయం జరిగేంత వరకు పోరాడతాం తన తెలివితో, అనుభవంతో బాబు రాష్ట్రానికి ఎంతో చేసారు -అటువంటి గొప్ప వ్యక్తిపై ఇలా బురద చల్లటానికి ప్రయత్నం చేయటం అవమానకరం ,నవ్యాంధ్రని నిర్మించ టాని కి బాబు ఎంతో కష్టపడ్డారు,కలలో కూడా చంద్రబాబు తప్పు చేయరు. . ఆయన నిప్పులాంటి మనిషి,బాబు సభలకు వస్తున్న జనాలను చూసి జగన్లో ఓటమి భయం మొదలైంది,పేదల బతుకులు బాగుచే యాలని శ్రమించిన వ్యక్తి బాబు.దొంగలు తమ బుద్ధితో దొంగ కేసులు పెట్టి అరెస్ట్ చేయించారు.అర్ధరాత్రి ఆధారాలు లేకుండా అతన్ని అరె స్ట్ చేయటం ఎంత వరకు కరెక్ట్ ,రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో, న్యాయా న్యాయాలతో ఈ రాష్ట్రంలో పని లేదా?చేయని తప్పుకి అతన్ని జైల్లో మగ్గిం చటం ముమ్మా టికీ తప్పే,ప్రజలకోసం పనిచేయటమే బాబు చేసిన తప్పా?-యువతకి మంచి జీవితం ఇవ్వాలని ఆలోచించటమే అన్యా యామా?రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయాలని తపించటమే అతను చేసిన నేర మా? ఈ అక్రమ కేసులని దౌర్జన్యాలను మేము సహించము.మేము బాబుకి అండగా ఉన్నాము, అతనికి న్యాయం జరిగేవరకు పోరాడతామన్నారు.ఈ కార్యక్రమ ంలో మం డల ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ , బొల్లినేని కార్యాలయ సిబ్బంది, వ్యక్తిగత కార్యదర్శి చాగంటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నా కొడుకు, కోడలు నన్ను ఇబ్బంది పెడుతున్నారు

- పోలీసులు న్యాయం చేయాలని దళిత మహిళ వేడుకోలు

విశాలాంధ్ర - కావలి : నా కొడుకు, కోడలు నన్ను ఇబ్బంది పెడుతూనే ఉన్నారని, పోలీసులు న్యాయం చేయాలని దళిత మహిళ జయలక్ష్మి వేడుకొంది.పట్టణంలోని స్థానిక రైల్వేరోడ్ నందు గల జర్నలిస్టు క్లబ్ నందు అరుంధతిపాళెం కు చెందిన చేవూరు జయలక్ష్మి గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త చనిపోవడంతో ఇంట్లోకి కొడుకు, కోడలు అక్ర మంగా చొరబడి తల్లినైన నన్ను తిడుతూ బయటకు పంపించేసి ఆ ఇంటిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారని తెలిపారు. సదరు విషయంపై స్థానిక ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా సదరు ఎస్సై, సిఐ శ్రీనివాసరావు నా కొడుకు, కోడలిని పిలిచి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోమని తెలిపారని, తల్లి ఉండగా మీకెలా ఇప్పుడు ఆస్తి వస్తుందని, ఆమెను ఎవరు చూస్తే వారికి ఆమె రాసిస్తుందని, అంతవరకు ఎవరూ కూడా ఆమె నుండి ఆస్తిని లాక్కోవడం కానీ లేదా అక్రమంగా చొర బడి ఉండడం కుదరదని మీరు ఆమె మాట వినాలని తెలియజేశారన్నారు. ఈ సంఘటనతో ఆగ్రహించిన మా కొడుకు, తన భార్య మాటలు విని నాపై పరుషపదజాలంతో మాట్లాడడమే కాక, కర్రలతో దాడులు చేసేం దుకు వెనుకాడబోమని హెచ్చరించారని జయలక్ష్మి తెలిపారు. నా కొడుకు, కోడలు ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో తేల్చుకునేందుకు రాగా పోలీసు లు కూడా ఆమెకే హక్కులు ఉన్నాయి అని తెలపడంతో, చేసేదేమి లేక వత్తాసు పలకడానికి వచ్చిన నాయకులు పోలీసు వారిపైనే అభియోగాలు మోపడం సరికాదన్నారు. నా విషయంలో పోలీసువారు నాకు అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. న్యాయం నా వైపు ఉండడంతో సహించలేని నా కొడుకు, కోడలు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ నాపై జులుం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. నా సమస్యను పరిష్కరించి నాకు న్యాయం చేయవలసినదిగా పోలీసువారిని మిక్కిలి మనస్సుతో కోరుతున్నానని తెలి పారు. నాఇంటిలో నేను ప్రశాంతమైన జీవితం కూడా గడపలేని దుర్భర స్థితికి నన్ను లాగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.

సేవా పక్వాడలో భాగంగా అన్నదానం

విశాలాంధ్ర - కావలి: సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కొనదిన్నె గిరిజన కాలనీలో అన్నదానం నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో 200 మందికి అన్నదానం చేసారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దేశవ్యాప్తంగా ప్రతీ ప్రాంతంలో కనీసం 5 రక్తదాన శిబిరాలు, 5 సేవా కార్యక్రమాలు, 5 అవ గాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము కోరిన వెంటనే గ్రామీణ వైద్యులు డాక్టర్ తాళ్లపాలెం రవిబాబు ముసునూరు ఇందిరమ్మ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ద్వారా 200 మందికి భోజనాలు సమకూ ర్చారని అన్నారు. 25వ తేదీ కావలి, ఉదయగిరి నియో జకవర్గాల పరిధిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని ఈ సంద ర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పద్మావతి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణవేణి, టీంసేవియర్స్వినీల్, సుశాల్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వేలో నెల్లూరు జిల్లా మెరుగైన స్థానం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వేలో నెల్లూరు జిల్లామెరుగైనస్థానంలోఉండడంతో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జిల్లా కలెక్టర్ హరినారాయణన్ నుప్రశంసించారు.గురువారంమధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిడా. జవహర్రెడ్డిసంబంధితకార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ గాసమావేశమైజిల్లాల్లోసుస్థిరఅభివృద్ధి లక్ష్యా లలో భాగంగా మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం,విద్య, అంగన్వాడీకేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెం ట్ రేషియో అమలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం అమలు, మనబడి నాడు నేడు, గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్ర మాల ద్వారా జరుగుచున్న పనుల పురోగతి, జగ నన్నకు చెబుదాం కార్యక్రమం అమలు తదితర అంశాలపై చేపట్టాలసిన చర్యలు, పురోగతిపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా గ్రాస్ ఎన్రో ల్మెంట్ సర్వేలో నెల్లూరు జిల్లా మెరుగైన స్థానంలో ఉండడానికి జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను వివరించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 13790 క్లస్టర్లు ఉండ గా 9570 క్లస్టర్లలో వాలం టీర్లతో 100 శాతం సర్వే పూర్తిచేసినట్లు వివరిం చారు.డిఈవో పర్యవేక్షణలో ఎంపీడీవోలు,ఎంఈఓ లు, సీఆర్పీలకు బాధ్యతలు అప్పగించి సర్వేను పక్కాగా చేపట్టామ న్నారు. వివాహం చేసుకు న్న,నాలుగైదుసంవత్సరాలుగా పాఠశాల లకు రాకుండా వున్న విద్యార్థులను, వలస వెళ్లిన వారిని గుర్తించి వారిని విద్యావ్య వస్థలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నా మని, ఓపెన్ స్కూల్లో చేర్పించేలా చర్యలు చేపట్టామన్నారు. పదో తరగతి ఫెయి ల్ అయిన వారిని గుర్తించి దాతల సహాయంతో పరీక్ష ఫీజులు కట్టించి తద్వారా వారికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇప్పించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రైవేటు పాఠశా లలు, కళా శాలలు చైల్డ్ ఇన్ఫో లో విద్యార్థుల పూర్తి వివరాలు నమోదు చేసేలా ఎంఈఓలకు ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధంగా బాధ్య తలు అప్పగించి నమోదుకు చర్యలు చేపట్టామన్నారు. బడి బయట ఉన్న విద్యార్థులు అందరినీ బడికి వచ్చేలా జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు ఈవీడి యో కాన్ఫరెన్స్ లో జడ్పిసీఈఓ చిరంజీవి, డి.ఆర్.డి.ఏ పిడి సాంబశివారెడ్డి, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషా రాణి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్నాథ్,ఐసిడిఎస్పిడి హేనా సుజన తదితరులు పాల్గొన్నారు.

మరుపురాని గొప్ప కవి గురజాడ

-జయంతి సభలో వక్తలు

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: మరపురాని గొప్ప కవులలో మహాకవి గురజాడ అప్పారావు ఒకరని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక టౌన్ హాల్ ఏసీ రీడింగ్ రూములో గురువారం గురజాడ 161వ జయంతి సభను నిర్వహిం చారు. తొలుత గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కన్యాశుల్కం నాటక నిర్వహణ కమిటీ ఆధ్వ ర్యంలో సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వక్త, న్యాయవాది కళ్యాణ రామారావు మాట్లాడుతూ ఒక యజ్ఞంలా కథలను రాసేవారని కొనియాడారు. నేటి సమాజంలో కవులకు ఆదర ప్రాయరుడని కొనియాడారు. కమిటీ కోశాధికారి చిరసాని కోటిరెడ్డి మాట్లాడుతూ అనేక నాటకాలకు కథలను ఆయన రాశారన్నారు.ఆయన కథలు మరపురానివని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూఢన మ్మకాలపై ఆయన గల మెత్తిన మహాకవి గురజాడ అప్పారావు అని అన్నారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసు బ్రమణ్యం,ఆకాశవాణిరిటైర్డ్ ఉద్యోగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి నగర్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్

డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి వెల్లడి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు వాసవి నగర్ వద్ద ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి గురువారం రిక్వెస్ట్ స్టాపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ వాసవి నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు గురువారం రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక నుంచి ప్రతి ఆర్టీసీ బస్సు ఇక్కడ ఆగేలా ఆర్టీసీ డ్రైవర్లకు సమాచారం అందించామని తెలిపారు. త్వరలోనే కందుకూరు ఆర్టీసీ డిపో నుండి తిరుమలకు, శ్రీశైలంనకు శాసనసభ్యులు మహీధర్ రెడ్డి సహకారంతో సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో, ఆటోలలో ప్రయాణం చేయకుండా సురక్షితమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాసవి నగర్ ప్రెసిడెంట్ ఇడుపులపాటి రంగారావు, ప్రధాన కార్యదర్శి అప్పల మధు, కోశాధికారి తాత సంపత్ కుమార్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వాసవినగర్ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, పేర్ల జనార్ధన్, తాళ్లూరి వెంకన్న, నీలిశెట్టి పూర్ణచంద్రావు, కొత్తూరు మస్తానయ్య, మెంటా వెంకట మాల్యాద్రి, ఇస్కాల సురేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై ఎపిడి విచారణ

విశాలాంధ్ర- జలదంకి: చామదల పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులలో పనికి రాని వారికి సైతం పనులు చేసినట్లు చూపించి చేతివాటం చూపించారంటూ సర్పంచ్ పలుకూరి సీతారామమ్మ, ఎంపీటీసీ వసుపులేటి అమరావతి లు ఇటీవల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఉదయగిరి ఏపీడి గాయత్రీ దేవి గురువారం చామదల గ్రామంలో విచారణ చేపట్టారు. ఉదయం మొదలైన విచారణ సాయంత్రం వరకు కొనసాగింది. అరుపులు, కేకలతో పనులకు వచ్చారంటూ కొందరు, పనులలోకి రాని వారిని సైతం మస్టర్లు వేసారని కొందరు ఇరువు వర్గాలుగా చేరి ఆరోపణలు చేసుకున్నారు. అయితే ఇతర మండలాల నుంచి వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామంలో ఇంటింటికి తిరిగి విచారణ చేసి నివేదికను ఏపీడికి అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడి విచారణ చేపట్టారు. ప్రతి పేరు చదివి వీరు పనికి వచ్చారా? రాలేదా ?అంటూ ఉపాధి హామీలో పాల్గొన్న కూలీలను అడిగి వివ రాలు తెలుసుకున్నారు. విచా రణముగిసిందని నివేదికను ఉన్నతా ధికారులకు తెలియజేసా_మని ఏపీడి తెలిపారు. చామదల పంచా యతీలో రెండవ ఫీల్డ్ అసిస్టెంట్ను నియమిస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శ్రీధర్ బాబు, క్లస్టర్ టిఏచెన్నయ్య, ఏపీవో శ్యామ ల, వైయస్సార్ సిపి నాయ కులు వసుపులేటి ప్రసాద్, సచివాలయ కన్వీనర్ చిన్న లక్ష్మీ నర సారెడ్డి ,పంచాయతీసెక్రట రీబుజ్జమ్మ, ఉపాధి హామీసిబ్బందిపాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుతో వైసీపీకి తీవ్ర వ్యతిరేకత

- నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్ర బాబు నాయుడు ని అరెస్టు చేయడం పట్ల ప్రజల నుండి వైకా పాకు తీవ్ర వ్యతిరేకత వచ్చిందని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. గురువారం సుబ్బనాయుడు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు 8 రోజులు పూర్తి చేసుకున్నాయి. దీక్షలో సుబ్బ నాయుడుతో కలిసి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేతలు, మైనారిటీ విభాగం సభ్యులు, నియో జకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో కూర్చున్నారు. "అక్రమంగా అరెస్టు చేసిన బాబు ని వెం టనే విడుదల చేయాలి", "సైకో సీఎం డౌన్ డౌన్", "చేతకాని సీఎం దిగిపోవాలి", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగు దేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధి ల్లాలి" అం టూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. "నేను సైతం - బాబు కోసం" అనే బోర్డును ఏర్పాటుచేసి సంతకాలను అందు లో చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులు మధ్యా హ్నం పార్టీ కార్యాలయ ఆవరణలోనే నమాజు చదివారు. అనం తరం మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ముస్లిం మైనా రిటీ సోదరి సోదరీమణులతో ఈరోజు రిలే నిరాహార దీక్ష జరగ డం చాలా ఆనందంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి కావాలనే రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడు ని జైల్లో పెట్టించారన్న భావన ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తమవుతుందన్నారు. తాత్కాలికంగా చంద్రబాబు ని జైల్లో కూర్చోబెట్టి ఆనందం పొంద గలరేమో కానీ, వాటిని ఎప్పటికీ నిరూపించలేరని అన్నారు. ఇక్కడున్న ప్రతి ఒక్క కార్యకర్తా.. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లే అంటూ రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి తప్పదని ఈ సందర్భంగా తెలిపారు. జగనన్న లేఅవుట్లు, గ్రావెల్ అక్రమ రవాణా,లిక్కర్మాఫియాపైఎమ్మెల్యే,ముఖ్యమంత్రిపైధ్వజమెత్తారు.

దేవుని పేరుతో హిజ్రాలచేత అర్ధనగ్న నాట్యాలు గర్హనీయం

- ఖండించిన కావలి ఉమెన్ ఫోర్స్

విశాలాంధ్ర - కావలి: దేవుని పేరుతో హిజ్రాలచేత అర్ధనగ్న నాట్యాలు గర్హనీయం అని ఉమెన్ ఫోర్స్ తెలిపింది. వినాయక చవితి ఉత్సవాలను భక్తిప్రపత్తులతో జరుపుకోవడం మాని, ఉత్సవ కమిటీలు తమకు ఇష్టం వచ్చినరీతిలో సాయంత్రాలపూట సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో సినిమా బూతు పాటలు, రికార్డు డాన్సులు చేయించడం పరిపాటైపోయిందన్నారు. వినా యక నిమజ్జన ఊరేగింపును పురస్కరించుకుని ఒక హిజ్రా చేత నగ్న ప్రదర్శన బిట్రగుంటలో జరగడం ఆలస్యంగా వెలుగు చూసి ందని, ఇలాంటి అవాంఛనీయ అశ్లీల ప్రదర్శనలు వెలు గులోకి రాకుండా ఎన్ని చోట్ల ఎన్నెన్ని జరిగాయో ఊహకందనిది కాద న్నారు. ఈ రకపు అశ్లీల ప్రదర్శనలను కావలి ఉమెన్ ఫోర్స్ తీవ్ర ంగా ఖండిస్తున్నదన్నారు. ఇకపై జరగబోయే ఉత్సవాల్లో, నిమజ్జ నాలలో ఉత్సవ కమిటీలకు పోలీసులు ఇలాంటి నిషేధిత ప్రదర్శ నల గురించి హెచ్చరికలు చేసి భక్తిని రక్తిగా మార్చే అవా ంఛనీ య సంఘటనలు జరగకుండా హెచ్చరించాల్సిందిగా కావలి ఉమెన్ ఫోర్స్ పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్న దన్నారు. భక్తులు కూడా ఇలాంటి ప్రదర్శనలకు తావీయకుండా ఖండిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సి. శారద, ప్రెసి డెంట్ యస్.ప్రభావతి,సెక్రటరీజి.అమరజ్యోతి, నూర్జహాన్, ఫాతిమా, మనోజ,అరుణ,జమీమ్తదితరకార్యవర్గసభ్యులుపాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గురజాడ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు గురజాడ జయంతి వేడుకలు నిర్వహించ బడ్డాయి.ఈ సందర్భంగా నిర్వహించబడిన సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ గురజాడ రచించిన దేశభక్తి గేయం మహోన్నతమైన సాహిత్య విలువలు కలిగిన అద్భుత గేయమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత గురజాడ వారి దేశభక్తి గేయాలపన చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ కొమ్మనబోయిన సుజాత ,తెలుగు అధ్యాపకులు శ్రీమతి షేక్ షానాజ్ బేగం ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు,ఇతర అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర - కావలి : మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్ సీట్లు కేటాయి ంచాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కావలి ఆర్డీవో వి.కే.శీ నానాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లోకసభ, రాజ్యసభల్లో ప్రవేశపెడుతున్న 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం 33శాతం మహిళలకు కేటాయించడం వల్ల కోట్లాది రూపాయిల డబ్బులు ఉన్న రాజకీయ నాయకుల భార్యలకు తప్ప పేద మహిళలకు ఎవరికీ ఈ రిజర్వేషన్ వర్తించకుండా పోయి అన్యా యం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే పార్లమెంటు సీటుకు రూ.150 కోట్లు, అసెంబ్లీ సీటుకు రూ.75 కోట్లు ఖర్చు పెట్టగలవారికి రాజకీయ పార్టీల వారు సీట్లు కేటాయిస్తు న్నారని విమర్శించారు. పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి 33శాతం రిజర్వేషన్ ఉండేలా చూడాలన్నారు. మాయావతి పార్టీ కూడా కనీసం మాట్లాడలేదని, సమాజ్ వాది పార్టీ మాత్రమే బడుగు వర్గాలకు మహిళా రిజర్వేషన్లు భాగస్వామ్యం ఉండాలని కోరుతుందని తెలిపిందన్నారు. భారత ప్రభుత్వం బడుగు వర్గాల అభిప్రాయాలను గౌరవించి అట్టడుగు వర్గాల్కైన పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల మహిళ లకు 33శాతం మహిళా రిజర్వేషన్లలో భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి, మహేంద్ర, కే రూప, మాధవరావు, సీనయ్య, జరుగుమల్లి విజయరత్నం, జలదంకి మాలి, లక్ష్మీనరసు, దయాకర్, ముక్కు మోహన రావు, ఆత్మకూరు మోహన్రావు, మహేంద్ర పి శ్రీనువాసులు, గట్టుపల్లి రమేష్, యానాదిసంఘం జిల్లా అధ్యక్షులు యాకసిరి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న వైసిపి ప్రభుత్వం

మన భవిష్యత్తు బాబు గారితోనే - ఎస్సీలకు ఎవరు మేలు చేశారో చర్చకు సిద్ధమా

టీడీపీ హయాంలో లోన్లు, కార్లు - నేటి ప్రభుత్వంలో కేసులు, మర్డర్లు

బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటా - ఇంటూరి నాగేశ్వరరావు

8వ రోజు దీక్షలకు భారీగా హాజరైన దళిత సోదరులు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో, 8వ రోజు దీక్షలు నిర్వహించగా, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి దళిత సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదు, పలువురు ఎస్సీ సెల్ నాయకులు దీక్షలో కూర్చున్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చంద్రబాబు నాయుడు గారి అరెస్ట్, కోర్టు విచారణ వ్యవహారంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తప్పులు మీద తప్పులు చేస్తూనే ఉన్నారని విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ద్వారా లక్షల మంది విద్యార్థుల జీవితాలు బాగుపడితే, అక్కడ ఏదో జరిగిపోయినట్లుగా వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే చంద్రబాబు గారు బయటకు వచ్చి, ప్రజలకు పూర్తిస్థాయిలో వాస్తవాలు వివరిస్తారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమానికి బీజం వేసింది తెలుగుదేశం పార్టీ అని, గత ప్రభు త్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లక్షల మందికి రుణాలు, కార్లు, ఇంకా ఎన్నో ఇచ్చారని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్లలో ఒక్కరికైనా లోను ఇచ్చారా అని ప్రశ్నించారు. రాజమండ్రిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు పోలీస్ స్టేషన్ లోనే దళిత సోదరుడికి శిరోమండనం చేయించారని, కరోనా సమయంలో మాస్క్ ల గురించి ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ ను దారుణంగా పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరులో ఇంటూరి నాగేశ్వర రావుని గెలిపించుకోవాలని, తద్వారా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చే యాలని దళిత నేతలు, కార్యకర్తలకు కాకి ప్రసాద్ పిలుపునిచ్చారు.దీక్షలో భాగంగా, మీకు తోడు గా మేమున్నాం అంటూ, దీక్షా శిబిరం నుంచే నారా చంద్రబాబు నాయుడు కి పోస్ట్ కార్డులు రాసి పంపించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పట్టణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, దార్ల శ్రీను, తాటిపర్తి రామకృష్ణ, రావి నూతల రమేష్, తాళ్లూరి ముసలయ్య, బడేవారిపాలెం సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ, పార్టీ నాయ కులు సుదర్శి శ్రీనివాసులు, చింతల సింగయ్య, అంగులూరి చిన్న కొండయ్య, గురజాల బెంజిమన్, పూరిమిట్ల మాల్యాద్రి, లింగాబత్తిన మాల్యాద్రి, దార్ల సుబ్బారావు, అక్కిలిగుంట ప్రకాశం, ధన్యాసి మురళి, గడ్డం నవీన్, గౌడపేరు ప్రసాద్, అంద్రా వెంకటేశ్వర్లు, మణికే మాల్యాద్రి, జడ రవీంద్ర, దువ్వూరి రమేష్, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పోస్ట్ మాన్లకు సన్మానం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సమాజంలో కీలక పాత్ర వహిస్తున్న పలువురు పోస్ట్ మాన్లకు, ఆర్ఎస్ఎస్ నగర్ ప్రచార ప్రముఖు చింతాల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. చిన్న బజార్ గణేష్ మండపంలో జాగృతి తెలుగు వీక్లీ పత్రిక 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 75 సం పూర్తి చేసుకోన్న తెలుగు జాతియ ఏకైక వార పత్రిక జాగృతి అన్నారు. నిరంతరాయంగా సమకాలీన అంశాలతో పాటు, సమాజంలో జాతీయవాదాన్ని పెంచేందుకోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో ఉమ్మడి పౌరసత్వం గురించి యుసిసి వేసిన వ్యాసం విశేష ఆదరణ పొంది ందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు డివిజన్ అసిస్టెంట్ సూపర్ డెంట్ పోస్ట్ ఆఫీసర్ ప్రసాద్, విభాగ్ ప్రచార ప్రముఖ రవి, దువ్వూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో ఎన్డిసిసి బ్యాంక్ కార్యాలయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - జలదంకి: మండల కేంద్రమైన జలదంకిలో ఎన్డిసిసి బ్యాంక్ కార్యాలయ భవనం నిర్మాణానికి వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. 45 లక్షల నిధులతో నూతన భవన నిర్మాణం జరగనుంది. సొసైటీ కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు స్థల సేకరణ చేయాల్సిందిగా తాసిల్దార్ సిహెచ్ పద్మావతికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంటేరు శివ లీలమ్మ, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఇసుక మదన్మోహన్ రెడ్డి ,గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, బ్యాంక్ మేనేజర్ సందీప్ కుమార్, వైసిపి నాయకులు పాలవల్లి పాలకొండారెడ్డి, సురే శేషారెడ్డి ,కొర్నపాటి రామిరెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యంగ్య ఛలోక్తులతో

ఎమ్మెల్యే పై విరుచుకుపడిన నేతలు

- "అభివృద్ధి - అవినీతిరహిత అభినందన మందార మాల" కరపత్రం ఆవిష్కరణ

- ట్రంక్ రోడ్డేనా అని ఆశ్చర్య పోయేలా అభివృద్ధి ఉందంటూ మండిపాటు

విశాలాంధ్ర - కావలి: వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధిని మరచిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు వ్యంగ్య ఛలోక్తులతో విరుచుకుపడ్డారు. "అభివృద్ధి - అవినీతిరహిత అభినందన మందార మాల" పేరుతో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు వ్యంగ్య చలోక్తులతో కూడిన కరపత్రాన్ని గురువారం జర్నలిస్ట్ క్లబ్ లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు. వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, వేదిక నాయకులు కొప్పర్తి నాగరాజు (సిపిఐ), చిం తాల వెంకట్రావు (కాంగ్రెస్), జ్యోతి బాబురావు (టిడిపి), పొబ్బా సాయి (జనసేన), ఎల్. లక్ష్మిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఇది కావలి ట్రంక్ రోడ్డేనా! అని ఆశ్చర్యపోయే రీతిలో విశ్వనగర రహదారులను మరిపిం చేలా "పాలు పోసి పాలు ఎత్తుకొనేలా" ట్రంక్ రోడ్డు విస్తరణను, రోడ్డు నిర్మాణాన్ని (మరీ ముఖ్యంగా ఎమ్మెల్యే ఇంటి నుండి ముసునూరు సెం టర్ వరకు) అద్భుతంగా నిర్మాణం చేసినందు కు కావలి ఎమ్మెల్యేకు అభినందనలు అంటూ వ్యంగ్యంగా ఎద్దేవా చేశారు. కావలి పట్టణాన్ని బీచ్ సిటీగా చేస్తానన్న మాట నిలబెట్టుకుంటూ కావలి- తుమ్మలపెంట రెండు లైన్ల రోడ్డుని నిర్మించడంతో పాటు, 20 తీర గ్రామాలకు రూరల్ మండలాల ప్రజల కష్టాలు తీర్చిన ఎమ్మెల్యేకు కోటి దండాలు అంటూ రోడ్డు వేయ లేని దుస్థితిని వ్యంగ్యంగా మాట్లాడారు. కావలి పట్టణంతో 100 గ్రామాలను కలుపుతూ పెద్దపవని రోడ్డుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేసి దశాబ్దాల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే కు వంద నం, అభివ ందనం అంటూ ఎమ్మెల్యేకు చురకలు అంటించారు. కావలి ప్రజలకు అతి దగ్గరగా ఉండాలన్న తపనతో దగదర్తి విమానాశ్రయాన్ని కందు కూరు నియోజకవర్గానికి తరలించి విమాన ప్రయాణ అవకా శాన్ని కావలి ప్రజలకు కల్పించిన ఎమ్మెల్యేకు జయజయ ధ్వానాలు అం టూ... కనీసం విమానాశ్రయాన్ని కూడా నిలుపుకోలేని అసమర్ధ ఎమ్మె ల్యే అని అన్నారు. గ్రావెల్, మట్టి మాఫియాలను ఉక్కుపాదంతో అణిచి వేసి రైతులకు, ప్రజలకు ఉచితంగా (అంటే రెండోసారి ఎమ్మెల్యే కాగానే యూని ట్ రూ.300 నుంచి రూ. 1000 లకు పెంచి) అందుబాటులోకి తెచ్చిన గ్రావెల్ దాత, మట్టి మనిషి అయిన మన ఎమ్మెల్యేకు మా సెల్యూట్ అంటూ కరపత్రంలో గేలిచేశారు. గ్రావెల్ మీద ఆధారపడి బ్రతుకుతున్న వందలాది చిన్నా చితక ట్రాక్టర్ల ఓనర్లు, గిరిజన డ్రైవర్ల బ్రతకు, గ్రావెల్ ఎత్తే కూలీల బతుకులను మీ తాబేదారులకు అప్ప గించి కనీసం కూలీలకు కూడా బ్రతుకు లేకుం డా చేసిన మీకు సదా రుణపడి ఉంటారంటూ ఎమ్మెల్యే చేసిన దురాగ తాన్ని కరపత్రంలో ఎండగట్టారు. జగనన్న కాలనీ భూసేకరణలో ఎకరా రూ.15లక్షలు విలువ చేసే భూమిని ఎకరా రూ.50లక్షలకు ప్రభు త్వానికి టోకరా వేసి అమ్మి ప్రభుత్వ ఖజనాను బలోపేతం చేసిన మన ఎమ్మెల్యే చరిత్రలో నిలిచిపో తారనన్నారు. బుడంగుంట జగనన్న లేఅవుట్లను ఈతకొల నలుగా మార్చి స్విమింగ్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే కు అభినం దనలు అంటూ, కావలిలో ఈ సంవత్సరాల కాలంలో పంట కాల్వలను, కుంట లను, చెరువులను, కొండపి డ్రైన్ను, ప్రభుత్వ స్థలాలను ఆక్ర మించి వేసిన అక్రమ లేఔ ట్లను బుల్డోజర్లుతో తోసేసి కబ్జాకోరుల నుం డి ప్రభుత్వ ఆస్తిని కాపాడిన కావలి ఎమ్మెల్యేకు అభినందనలు అని, కావలి పాత / కొత్త నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలు కూడా మీలా ఇంతగా అభి వృద్ధి చేయలేదని, ఏ ఎమ్మెల్యే కూడా మీలా ఇంత అవినీతి రహితంగా పాలించలేదని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధితో విసిగి పోయిన ప్రజలు, ఆనందంతో తబ్బిబ్బు అయిన కావలి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేకు పాలాభిషేకం, సన్మానం చేయాలని అనుకుం టున్నా రన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జనసేననాయకులు రిషికేష్, గుడిపల్లివెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇందుకూరిపేట్ - 03353, ఇందుకూరిపేట్, నెల్లూరు, ఎస్పిఎస్ఆర్ నెల్లూరు-524314

స్వాధీనం చేసుకున్న కారు ఇ-వేలం

ఈ కింద ప్రస్తావించిన మా రుణగ్రహీత యొక్క కారును "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు", 'ఏముంటే అది' 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికన ఇ-వేలం వేసేందుకు ఇ-కొటేషన్లు కోరబడినవి. రుణగ్రహీతలు ఇఎంఐలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు కారును స్వాధీనంలోకి తీసుకున్నది. దీనిని తేది.30/09/2023 న ఆన్లైన్లో వేలం వేయుచున్నది.

వ సం.	రుణగ్రహీత పేరు, ఎ/సి నం. & బ్రాంచ్ పేరు	కార్లు, రిజిస్టర్డ్ నం.లు/మోడల్/ తిరిగిన కి.మీ.ల వివరములు	రిజర్వు ధర & ఇఎండి	వేలం సమయం	కారు వివరాల కొరకు సంప్రదించు నం.లు
1	చాట్ల ట్రావెల్స్ యజమాని: చాట్ల సునీత ఎ/సి నం.37142721325	TUV300 T8 MHAWK100 AP26BT0910/2017/1,34,538 KMS/ DIESEL/ ఛాసిస్ నం: MA1NA2VZXH6H39622	రూ.4,50,000/- & రూ.45,000/-	మ.01.30 గం. నుండి 02.00గం.	7799476888 హన్షితమేనేజ్మెంట్ సర్వీసెస్

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) ఇ-వేలం "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు", 'ఏముంటే అది' 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికన "ఆన్లైన్" ద్వారా నిర్వహించబడును. బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ ఎం/ఎస్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధరణి కృష్ణ (9848182222) ద్వారా వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో వేలం నిర్వహించబడుతుంది. ఆన్లైన్ ఇ-వేలం బిడ్ ఫారం (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ https://www.bankeauctions.com లో లభిస్తాయి. (2) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు చర ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే ఉద్దేశిత బిడ్డర్లు తాకట్టు రుణభారాలు, వేలం వేయబడే చర ఆస్తి/లపై మరియు చర ఆస్తిపై ప్రభావం చూపించే క్లెయిములు/హక్కులు/బకాయిలకు సంబంధించి, తమ బిడ్ల దాఖలుకు ముందు సొంత విచారణలను జరుపుకోవాలి. ఇ-వేలం ప్రకటనలో బ్యాంకు యొక్క ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం ఉండదు, ఉంటుందని భావించరాదు.ఏదేని థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యులు కారు. (3) రిజర్వు ధరలో 10% ఇఎండిని "బీఎం ఎస్బీఐ ఇందుకూరిపేట్ నెల్లూరు" పేరిట 29.09.2023 సా॥ 04.00 గం.ల కన్నా ముందుగా డీడీ (డిమాండ్ డ్రాఫ్ట్) ద్వారా మాత్రమే చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డర్ మిగతా సొమ్మును అదే రోజున వేలం తర్వాత వెంటనే చెల్లించవలెను. లేని యెడల అప్పటికే చెల్లించిన ఇఎండి మొత్తాన్ని కోల్పోవాల్సి వస్తుంది. చర ఆస్తిని తిరిగి వేలం నిర్వహించే స్వేచ్ఛ బ్యాంకు కలిగియున్నది. (4) బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలు/షరతులకు లోబడి విక్రయం నిర్వహించబడుతుంది మరియు కారణాలు తెలపకుండానే ఏదైనా/అన్ని ఆఫర్లను ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు కలిగియున్నది. (5) ఎటువంటి కారణం తెలియజేయకుండా విజయవంతమైన బిడ్డర్ను ప్రకటించడానికి ముందుగా ఏ సమయంలోనైనా వేలం ప్రక్రియ/టెండరును రద్దు చేసేందుకు బ్యాంకు స్వేచ్ఛ కలిగియున్నది. (6) విజయవంతమైన బిడ్డర్ల పేరు మీద వాహనాన్ని బదిలీ చేయడానికి అవసరమైన అన్ని పత్రాలు బ్యాంక్ ద్వారా ఇవ్వబడతాయి. (7) వాహనములు 28.09.2023 & 29.09.2023 తేదీల్లో ప్రదర్శ నకు ఉంచబడతాయి. (8) రిజర్వు ధర రూ.5,00,000/- వరకు బిడ్ పెంపుదల రూ.2000/- & రిజర్వు ధర రూ.5,00,000 లకు పైన రూ.5000/-లుగా ఉండును. (9) వేలం సమయం ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అరగంట పాటు ఉండును. (10) వేలంలో పాల్గొనుటకు బిడ్/కెవైసి డాక్యు మెంట్లు/ఇఎండి చెల్లింపు ధ్రువీకరణ మొదలైనవి సమర్పించుటకు/అప్లోడింగ్ చేయుటకు తేది & సమయం : 29/09/2023, సా.4.00 గం.లకు ముందుగా. గమనిక: వాహనముల యొక్క రిజిస్ట్రేషన్ ముందు రిజిస్టరింగ్ సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద పూర్తిచేయబడును. రిజిస్ట్రేషన్ వ్యయాన్ని సంబంధిత విజయవంతమైన బిడ్డర్ భరించవలెను.

తేదీ : 21-09-2023, ప్రదేశము : నెల్లూరు | సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా